

# CP Rachakonda, D.S.Chauhan IPS, conducted Reward Mela for Police and Prosecution officers of Rachakonda for securing Good convictions

**(Capital Information)**

**Hyderabad,** Apr 11 : On 11-04-2023 Rachakonda CP, D S Chauhan IPS.,has given rewards to 168 officers i.e., Investigation Officers - 41, Court Duty Officers – 39, Summons officers – 32 and Public Prosecutors – 27 for their excellent work in securing convictions in important contested cases.



For the period of January 2023 to March 2023, Rachakonda secured total (45) Convictions in Major heads wherein Life imprisonment convictions in (04) cases, 20 years convictions in (03) cases, 10 years conviction in (03) cases, 07 years conviction in (04) cases, 05 years conviction in (05) cases, 03 years conviction in (07) cases, up to 02 years conviction in (19) cases.

Apart from the above Convictions, Rachakonda Commissionerate stood 1st in Telangana State in Major Heads Convictions for the years 2020 – 75%, 2021 - 79%, 2022 - 95%.

During the awards program CP Sri D .S. Chauhan emphasised the importance in getting convictions to the criminals as it builds trust among public on Criminal Justice system and encouraged officers to continue the good work.

In this Reward Mela Joint CP V. Satyanarayana IPS; Smt. Sai B IPS, DCP LB Nagar; Smt. D. Janaki, IPS, DCP Malkajgiri; M.Rajesh Chandra, IPS, DCP Bhongir Zone, CH. Srinivas DCP Maheshwaram Zone, Smt.Kasturi, Addl PD Deputy Director DOP, C.Ramu, PP, Jt.Director DOP and divisional ACsP and SHO's of Rachakonda have attended.

# గరిష్ట శిక్షా రేటును సాధించడమే లక్ష్యంగా పని చేయాలి

## ● సీపీ డీఎస్ చౌహాన్

**నవతెలంగాణ-సిటీ బ్యూరో/హాయత్ నగర్**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో నేర పరిశోధన, నేర నిరూపణ ద్వా రా 2023 జనవరి నెల నుంచి మార్చి నెలల కాలానికి గాను గరిష్ఠ శిక్షా రేటు, మంచి ఫలితాలు సాధిం చిన



అధికారులు,ఇతర సిబ్బందికి రివార్డ్ మేళా నిర్వహించారు.తార్నాక లోని ఐఐసీటీ సంస్థలో మంగళవారం నిర్వహించిన రాచకొండ పోలిస్ రివార్డ్ మేళా కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ మాట్లా డుతూ నేర పరిశోధన దర్యాప్తులో పాల్గొనే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులు నేరస్తులకు శిక్ష పడే ఒకే లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. నేరం ఎవరు చేసినా నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి చట్ట ప్రకారం శిక్షలు పడేలా పనిచేస్తామని తెలిపారు.శిక్షా రేటును పెంచే లక్ష్యంతో రాచకొండ కమీషనరేట్ పరిదిలో కేసుల దర్యాప్తు సమయంలో పాటించవలసిన విధానాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుపుతూ క్రిమినల్ జస్టిస్ సిస్టంలోని అందరూ సమన్వయం తో పనిచేస్తే నేరస్తునికి తగిన శిక్ష పడుతుందన్నారు.అదే విధంగా పోలీసులు, ప్రోసిక్యూటర్స్ కలసి కేసుకు సంబందించిన విషయాలను చర్చించి నేరస్తులకు తగిన శిక్ష పడే విధం గా పనిచేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో గరిష్ట శిక్షా రేటులో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు అందరు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ లను, కోర్టు డ్యూటి ఆఫీసర్ ల కృషిని అభినందించారు.అదే విధంగా ఎన్డీపీస్ కేసులలో కూడా ఎస్ఓపీ, చెక్ లిస్ట్ లను అనుసరిస్తూ నేరస్తులకు తగిన శిక్ష పడే విదంగా చేయాలని సూచించారు. జాయింట్ కమీషనర్ సత్యనా రాయణ, తో పాటు రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లోని నాలుగు జోనల్ డి.సి.పి లు, క్రైమ్ డి.సి. పి, ఏ.సి. పి.



సి.సి.ఆర్.బి, ఇన్వెస్టి గేషన్ అధికారులు, సి.డి.ఓ లు, ప్రాసిక్యూషన్ తరపున డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి కస్తూరి ,జాయింట్ డైరెక్టర్ రాజి రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు.

# తప్పు చేసిన వారికి శిక్ష పడాలి

- ఈ ఏడాది మూడు నెలల్లో 45 ప్రధాన కేసుల్లో నిందితులకు శిక్షలు
- 168 మంది సిబ్బందికి రివార్డులు అందించిన రాచకొండ సీపీ



సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

సిటీబ్యూరో, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): కేసులు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయడమే కాదు.. ఆ నిందితులకు వాళ్లు చేసిన నేరానికి పక్కాగా కోర్టు గరిష్ఠ శిక్షలు విధించేలా సాక్ష్యాలను కోర్టులకు సమర్పించి... నిందితులకు శిక్ష పడేలా సిబ్బంది పనిచేయాలని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ సూచించారు. జనవరి నుంచి మార్చి వరకు 45 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయని సీపీ తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపించిన 41 మంది దర్యాప్తు అధికారులు, 39 మంది కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, 32 మంది సమన్స్ ఆఫీసర్స్, 27 మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌కు, మొత్తం 168 మందికి సీపీ రివార్డులు అందజేశారు. తెలంగాణలోనే ప్రధాన కేసుల్లో రాచకొండ కమిషనరేట్‌లో 2020(75%), 2021 (79%), 2022(95%) అత్యధిక శిక్షల శాతమున్నదని పేర్కొన్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ... నేరం చేసే వారికి పక్కాగా శిక్ష పడేలా దర్యాప్తులుండాలని, ఇది సామాన్యుల్లో భరోసా నింపుతుందని, క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌పై మరింత నమ్మకం పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ వి.సత్యనారాయణ, డీసీపీలు సాయి శ్రీ, జానకీ, రాజేశ్ చంద్ర, సీహెచ్ శ్రీనివాస్, క్రైమ్స్ డీసీపీ మధుకర్ స్వామి పాల్గొన్నారు.



రివార్డు మేళా సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

# నిందితులకు శిక్ష పడితేనే పోలీసింగ్‌పై నమ్మకం పెరుగుతుంది : సీపీ

**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి):** నిందితులకు శిక్షలు పడితేనే ప్రజలకు పోలీసింగ్, న్యాయవ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ అన్నారు. ఉప్పల్ ఐఐసీటీలో మంగళవారం రివార్డు మేళాలో మాట్లాడుతూ నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడంలో రాచకొండ కమిషనరేట్ గడిచిన మూడేళ్లుగా తెలంగాణలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల్లో 45 కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డాయని, ఇన్వెస్టిగేషన్ అధికారులు, కోర్టు అధికారుల కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. పలు కేసుల్లో విచారణ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను అభినందించి రివార్డులు అందించారు. కార్యక్రమంలో జాయింట్ సీపీ వి.సత్యనారాయణ, డీసీపీలు సాయిశ్రీ, డి.జానకి, ఎం.రాజేష్ చంద్ర, సీహెచ్ శ్రీనివాస్, మధుకర్ స్వామి, డీటీపీ డైరెక్టర్ ఆదనపు కస్తూరి పాల్గొన్నారు.

# నేరస్థులకు శిక్ష పడాలనే లక్ష్యంతో పనిచేయాలి: సీపీ



మాట్లాడుతున్న డీఎస్ చౌహాన్

ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే: నేరస్థులకు శిక్ష పడాలనే లక్ష్యంతోనే పోలీసుల నేర పరిశోధన జరగాలని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ సూచించారు. తార్నాకలోని ఐపీటీలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో నేర పరిశోధనలో మంచి పని తీరు కనబరిచిన సిబ్బందికి రివార్డు మేళా మంగళవారం నిర్వహించారు. చౌహాన్ మాట్లాడుతూ.. రాచకొండ పరిధిలో జనవరి నుంచి మార్చి నెలల కాలానికి మంచి పనితీరు చూపిన అధికారులకు రివార్డులు అందజేసినట్లు తెలిపారు. అందరూ సమన్వయంతో పనిచేస్తే నేరస్థుడికి తగిన శిక్ష పడుతుందన్నారు. దర్యాప్తులో పాల్గొనే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు రివార్డులు వస్తాయని చెప్పారు. సమావేశంలో జాయింట్ కమిషనర్ సత్యనారాయణ, డీసీపీలు, క్రైమ్ డీసీపీ, ఏసీపీ, తదితర అధికారులు పాల్గొన్నారు.